Digital, tmedia.net.in

# టీ-మీడియా

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సామాజికం.. ప్రజల పక్షం...

TMEDIA
నిజం మా లక్ష్యం... ప్రజలే మా శక్తి...
11వ వార్షికోత్సవం
2016 - 2026
మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!

సంపుటి : 160
సంచిక : 277
పేజీలు : 3

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

గురువారం, జూన్ 18, 2026

## గాలి వాన బీభత్సం



### విద్యుత్తు సరఫరాలో అంతరాయం ..

**టీ.మీడియా,జూన్17, చింతూరు:** బుధవారం సాయంత్రం చింతూరు మండలం లోని ఏజీ కోడేరు, మల్లె తోట, నరసింగ పేట, ఉలుమూరు తదితర గ్రామాల్లో గాలి బీభత్సం సృష్టించింది. నరసింగ పేటలో విప్పచెట్లు గాలికి కూలిపోయి విద్యుత్ తీగలపై పడింది. దీంతో సుమారుగా ఒక గంటన్నర పైగానే విద్యుత్తుకు అంతరాయం ఏర్పడింది. కొద్దిపాటి చిరుజల్లులు పై గ్రామాల్లో పడ్డాయి. అలాగే నరసింగ పేట వద్ద వీఆర్ పురం రహదారిపై తాడిచెట్టు రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో రాకపోకలు కొద్దిసేపు స్పందించిపోయాయి. గ్రామస్తులు చెట్టుని తీసివేసి రాకపోకలకు అంతరాయం లేకుండా చేశారు. ఈ రెండు సంఘటనలతో చింతూరులో విద్యుత్ సౌకర్యం నిలిచిపోయింది.

# అర్ధాంతరంగా ప్రైవేటు స్కూళ్ల మూసివేత..






### -సర్టిఫికెట్ల కోసం విద్యార్థుల పాట్లు

### -బోగస్ సర్టిఫికెట్ జారీ ఆరోపణ

**టిమీడియా, జూన్ 17, ఖమ్మం బ్యూరో :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కొన్ని ప్రైవేట్ స్కూళ్లు అర్ధాంతంగా మూతబడుతున్నాయి. తగిన నోటీసు ఇవ్వకుండా ఉన్న పళంగా తాళాలేసేస్తున్నాయి. ఈ స్కూళ్లలోని విద్యార్థుల వెతలు అన్నీ ఇన్నీ కావు. నాలుగైదేండ్ల క్రితం మూత బడ్డ బడుల్లోని విద్యార్థులు స్టడీ సర్టిఫికెట్లు అందక, టీసీలు చేతికి రాక అవస్థలు పడుతున్నారు. కరోనా అనంతర కాలంలో స్కూళ్లు మూతబడ్డాయి. మూతబడ్డ బడుల వ్యవహారంలో పాఠశాల విద్యాశాఖ అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది.ఏదైనా ప్రైవేట్ స్కూల్ మూతబడితే సంబంధిత స్కూల్ రికార్డులను విద్యాశాఖ స్వాధీనం చేసుకోవాలి. సమీపంలోని సర్కార్ బడులకు అందజేయాలి. విద్యార్థులకు టీసీలు, ఇతర సర్టిఫికెట్లు ఇచ్చి, వారిని సమీపంలోని ప్రభు త్వ, గుర్తింపు పొందిన పాఠశాలల్లో చేర్పించాలి. కానీ, అనేక మూతబడ్డ బడుల విషయంలో ఇది అమలుకావడం లేదు. దీంతో ఆయా స్కూళ్లలోని విద్యార్థులు ఇక్కట్లకు గురవుతున్నారు. రికార్డులు ఇంకా ప్రైవేట్ బడుల చేతిలోనే ఉంటున్నాయి. కొన్ని యాజమాన్యాలైతే విద్యార్థులను ముప్పుతిప్పులు పెడుతున్నాయి. కొన్ని బడులైతే బోగస్ సర్టిఫికెట్లు జారీచేస్తున్నాయి. విద్యాశాఖ అధికారులు చొరవ తీసుకొని, స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మూతబడ్డ బడుల్లోని రికార్డులు స్వాధీనం చేసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

**కొన్ని ఉదంతాలు..**

కరోనా కాలంలో ఓ కార్పొరేట్ స్థాయి స్కూల్ బ్రాంచిని మూసివేశారు. ఈ స్కూల్లో చదివిన విద్యార్థులు ఐదేండ్లుగా స్టడీ సర్టిఫికెట్ల కోసం ఆపసోపాలు పడుతున్నారు.ఓ ప్రముఖ విద్యాసంస్థ తమ స్కూల్‌ను మూసివేసింది. టీసీలు, స్టడీ సర్టిఫికెట్ల కోసం వి ద్యార్థులను అమీర్‌పేటకు పిలిపించుకొని వారి నుంచి కొంత మొత్తాన్ని వసూలు చేస్తున్నారని తల్లిదండ్రులు చెప్తున్నారు.

3లో



## చెరువు కట్టను పరిశీలించిన కోరం కనకయ్య

### 2.16 కోట్ల రూపాయల తో శాశ్వత మరమ్మతు

**టీ మీడియా జూన్ 17 కామేపల్లి:**కామేపల్లి మండలం పాత లింగాల చెరువు కట్ట గత సంవత్సరపు తుఫాన్ ప్రభావం వలన చెరువు కట్టకు గండ్లు పడి తెగిపోవడం వలన గత సంవత్సరం దానికి తాత్కాలిక మరమ్మతులు మాత్రమే చేపట్టడం జరిగింది. ఈ దశలో రాబోయే వానాకాలం సీజన్లో మళ్లీ చెరువు కట్ట తెగకుండా పూర్తిస్థాయిలో, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇరిగేషన్ శాఖ మాత్యులుఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు గార్ల సహకారంతో 2.16 కోట్లతో శాశ్వత మరమ్మతులు చేపట్టడం జరుగుతుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఇరిగేషన్ ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకట్ రామ్, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి షేక్ పతే మహమ్మద్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్, తోటకూరి శివయ్య లతో చెరువు కట్టను పరిశీలించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని, అధికారులను ఆదేశించారు. తెలంగాణ రైతాంగాన్ని వ్యవసాయాన్ని అభివృద్ధి దిశగా నడిపించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు సంక్షేమ పథకాలతో పాటు సాగునీటి సౌకర్యం కల్పించాలని అనేక అభివృద్ధి పథకాలను ప్రోత్సహిస్తున్నారని, దానిలో భాగంగా

3లో



## యోగా సాధన అలవాటుగా మార్చుకోవాలి

### -ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి

**టీ.మీడియా,జూన్17,చింతూరు:**అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 14 రోజుల యోగా సాధన కార్యక్రమంలో భాగంగా పోలవరం జిల్లా మోతుగూడెం డ్యామ్ వద్ద బుధవారం యోగా సాధన కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్, ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె దినేష్ కుమార్ మాట్లాడుతూ,

ప్రపంచ వ్యాప్తంగా జూన్ 21న జరుపుకునే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో విస్తృత

3లో

# యూరియా యాప్ విజయవంతం..

### క్యూలైన్లకు ముగింపు

### సీజన్‌కు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయి

### ఎండలలో విత్తనాలు విత్తవద్దు:డీఏవో పుల్లయ్య

**టీ మీడియా,జూన్17,సింగరేణి(కారేపల్లి):**ఖమ్మం జిల్లాలో యూరియా యాప్ విజయవంతంగా అమలవుతూ రైతుల క్యూలైన్ల కష్టాలకు ముగింపు పలికిందని జిల్లా వ్యవసాయాధికారి దనసరి పుల్లయ్య తెలిపారు.బుధవారం కారేపల్లి మండలంలోని సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యూరియా సేల్ పాయింట్లను ఆయన తనిఖీ చేశారు.అనంతరం విత్తన దుకాణాలను పరిశీలించి విత్తన ప్యాకెట్లు,స్టాక్ రిజిస్టర్లు,లైసెన్సులు,బిల్లు పుస్తకాలను తనిఖీ చేశారు.రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని డీలర్లను ఆదేశించారు.తరువాత కారేపల్లి సహకార సంఘంలో రైతులతో సమావేశం నిర్వహించిన డీఏవో పుల్లయ్య,రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ,వర్షాభావ పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటల సాగు,నానో యూరియా,నానో డీఏపీ వినియోగంపై అవగాహన కల్పించారు.యూరియా యాప్ ద్వారా రైతుల ఇబ్బందులు గణనీయంగా తగ్గాయని తెలిపారు.వచ్చే వ్యవసాయ సీజన్ నుంచి దేశవ్యాప్తంగా అన్ని రకాల ఎరువుల అమ్మకాలను కూడా యాప్ ఆధారంగా నిర్వహించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.ఈ సీజన్‌లో ప్రైవేటు డీలర్లు యూరియా అమ్మకాలపై ఆసక్తి చూపడం లేదని,మార్క్‌ఫెడ్ ద్వారా అందిస్తున్న ధరలు గిట్టుబాటు కాకపోవడంతో యూరియా నిల్వలు తక్కువగా తెప్పిస్తున్నారని



పేర్కొన్నారు.రైతులకు ఇబ్బందులు కలగకుండా సహకార సంఘాలు,రైతు వేదికలు,ప్రత్యేక సేల్ పాయింట్ల ద్వారా యూరియా పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.గత ఖరీఫ్ సీజన్‌లో సెప్టెంబర్ చివరి నాటికి 32 వేల టన్నుల యూరియా వినియోగం జరిగిందని,ఈ ఏడాది 35 వేల టన్నుల అవసరాన్ని అంచనా వేసినట్లు తెలిపారు.అందుకు అనుగుణంగా ఇప్పటికే 21 వేల టన్నుల యూరియా జిల్లాకు చేరిందని,మిగిలిన 14 వేల టన్నులు త్వరలో అందుబాటులోకి వస్తాయని చెప్పారు.ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందని,రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. కార్తె వచ్చిందని ఎండలలో విత్తనాలు

3లో



## గాలివాన బీభత్సం.. విద్యుత్ సరఫరాకు అంతరాయం

**టీ మీడియా, జూన్ 17, కొత్తగూడెం :** సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలో బుధవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం బీభత్సం సృష్టించింది. రుద్రంపూర్, గౌతంపూర్ పంచాయతీ పరిధిలో పలుచోట్ల చెట్లు నేలకూలడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం ఊరటనిచ్చింది. విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు సింగరేణి ఎలక్ట్రికల్ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు పనులు చేపట్టారు. రుద్రంపూర్ పంచాయతీ పరిధిలోని ఎర్రగడ్డలో చెట్టు ఓ ఇంటిపై పడటంతో రేకులు దెబ్బతిన్నాయి. ఉదయం నుంచి తీవ్ర ఉక్కపోతతో ఇబ్బంది పడ్డ ప్రజలకు సాయంత్రం కురిసిన వర్షం కొంత ఉపశమనం కలిగించినప్పటికీ, ఈదురు గాలుల కారణంగా సాధారణ జనజీవనం కొంతసేపు అస్తవ్యస్తమైంది.

## ఎస్ఐగా జీనత్ కుమార్ బాధ్యతల స్వీకరణ

**టీ మీడియా, జూన్ 17, జూలూరుపాడు :** జూలూరుపాడు సబ్ ఇన్‌స్పెక్టర్ గా జీనత్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వర్తించిన బాదావత్ రవి కొత్తగూడెం పోలీస్ స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ కావడంతో, మహబూబాబాద్‌లో విధులు నిర్వర్తిస్తున్న జీనత్ కుమార్ బదిలీపై వచ్చి ఇక్కడ బాధ్యతలు చేపట్టారు. విధుల్లో చేరిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని, నేరాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని, చట్ట పరిధిలో ఎలాంటి సమస్య ఉన్నా నిర్భయంగా నేరుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చున్నారు.



## అధికారం పోయిన అహంకారం తగ్గలేదు

**-తోట వీరభద్రం**



**టి మీడియా , జూన్ 17, ఖమ్మం రూరల్:** మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు పాలేరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ నియోజకవర్గంగా అభివృద్ధి పరుస్తూ ప్రజాదర్బార్ ద్వారా మంత్రి శ్రీనివాస్ రెడ్డికి వచ్చిన ప్రజాదరణ చూసి తట్టుకోలేనీ కేటీఆర్ నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నాడు. అయ్యా ట్విట్టర్ టిల్లు మళ్లీ నీ అహంకరపు చేష్టలు తగ్గించుకోకుంటే మళ్లీ పాలేరు ప్రజలు తో పాటు యావత్తు తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోట వీరభద్రం ఆగ్రహం వ్యక్తచేశారు..అధికారంలో ఉన్నప్పుడు అహంకారంతో ఊగిపోయి, ఇప్పుడు అధికారం కోల్పోయేసరికి నీతిని మాట్లాడుతున్నావ పేద ప్రజల సొంతింటి కల సాకారం చేసిన ప్రభుత్వం నీ చూసి కండ్లు మూసుకుని పోయినా ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తు వారి సొంతింటి కల సాకారం చేస్తున మంత్రి పొంగులేటి పై అసత్య విమర్శలు చేస్తే సహించేది లేదు. అని....ఇప్పటికైనా నీ అబద్ధాల రాజకీయాన్ని పక్కన పెట్టి, ప్రతిపక్ష హోదాలో బాధ్యతాయుతంగా ప్రవర్తించు. లేదంటే ప్రజలే నీకు తగిన బుద్ధి చెప్తారు. అని తోట వీరభద్రం వ్యాఖ్యనిచ్చారు.

## నేడు సింగరేణి మండలంలో ఎమ్మెల్యే పర్యటన

**టీ మీడియా,జూన్17,సింగరేణి(కారేపల్లి):** వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ గురువారం సింగరేణి మండలంలో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు సీతారాంపురంలో వివాహ వేడుకలో పాల్గొననున్నారు. అనంతరం మాదారం గ్రామంలో రూ.30 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్లు,డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొంటారు. అలాగే ఇందిరా మహిళా సమాఖ్య (వీఓ) భవనానికి శంకుస్థాపన చేసి,మండలంలోని అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో సమావేశంలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు హాజరుకావాలని సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూరి రాంబాబు కోరారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

**ఎంపిడిఓ జస్వంత్ కుమార్**



**టీ మీడియా ,జూన్ 17 ,కూసుమంచి:** వర్షాకాలంలో సోకే సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కూసుమంచి మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాటిపాముల జస్వంత్ కుమార్ సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వివిధ శాఖల మండల అధికారులు, గ్రామపంచాయతీల సర్పంచులతో బుధవారం ఆరోగ్యం, అభివృద్ధి కి సంబంధించి అవగాహన సమావేశం జరిగింది. సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ నివాస గృహా పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. గృహాల్లోని పాత్రల్లో నీటిని నిల్వ ఉంచకూడదు అని, అలాగే నివాస సమీప గుంతల్లో మురుగునీరు చేరడంతో దోమలు వ్యాప్తి చెంది ప్రజలు అనారోగ్యంకి గురవుతారని ఆయన అన్నారు. ఎప్పటికప్పుడు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్య సలహాలు, చిట్కాలు పాటించి ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన కోరారు మండలంలోని గ్రామపంచాయతీలను ప్రభుత్వ, పంచాయతీ సాధారణ నిధులతో సర్పంచ్ తో పాటు పాలకమండలి సభ్యులు, ప్రజల [illegible] ప్రణాళిక, ప్రాధాన్యత తో అభివృద్ధి చేసుకోవాలని జస్వంత్ కుమార్ కోరారు కూసుమంచి మండల తహసిల్దార్ సైదయ్య మాట్లాడుతూ తల్లిదండ్రులు ప్రధానంగా పిల్లల ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు జాగ్రత్తలు పాటించాలని, అలాగే ప్రతి ఒక్కరూ ముందు జాగ్రత్తతో ఆరోగ్యం వంతులుగా సమాజాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. కూసుమంచి మండల వైద్యాధికారి సాయికుమార్ మాట్లాడుతూ వర్షాకాలం లో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా డాక్టర్లు , గ్రామాల్లోని ఆరోగ్య కేంద్ర సిబ్బంది సూచనలు, సలహాలు పాటించాల, అవసరమైతే తక్షణమే తగు వైద్యం తీసుకోవాలని కోరారు. ఈ ఆవగాహన సమావేశంలో మండలములోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, మండల పరిషత్ అధికారి హనుమంతరావు, పశువైద్యాధికారి రాజశేఖర్,ఏపిఎం ( ఐకెపి )శ్రీనివాసరావు, ఏపీఓ అప్పారావు ,ఎంఈఓ వీరస్వామి, తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నకిలీ అమ్మే వారిపై కఠిన చర్యలు :ఎస్సై సంధ్య.



**టి మీడియా, జూన్ 17, ఏన్కూరు:** ఏన్కూర్ మండలం నందు విత్తన దుకాణం షాపులను టాస్క్ ఫోర్స్ టీమ్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది . మండలం లో ఉన్న విత్తన దుకాణ దారులు నకిలీ విత్తనాలు అమ్మకూడదదని అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏన్కూర్ సబ్ ఇన్సెక్టర్ సంధ్య, మండల వ్యవసాయ అధికారి నరసింహారావు చెప్పడం జరిగింది. రైతుల వద్ద గాని, గ్రామలలో గాని ఇంటిలో విత్తనాలు పెట్టి అమ్మితే వారిపై పి డి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుంది అని హెచ్చరించడం జరిగింది. టాస్క్ ఫోర్స్ టీమ్ తనిఖీలలో భాగంగా గత సంవత్సరాలలో పట్టుపడిన నకిలి విత్తనాల ఇళ్లను మరియు పెరడ్లను ఇతర ప్రాంతాలను తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నందు హెడ్ కానిస్టేబుల్ శ్రీహరి , వ్యవసాయ విస్తరణ అధికారి సపావట్ సైదులు పాల్గొనడం జరిగింది..

## డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**టీ.మీడియా,జూన్17,చింతూరు:** చింతూరు లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సర ప్రవేశాల కోసం (2026-27) విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం బుధవారం తెలిపారు. ఇంటర్మీడియట్ లేదా తత్సమాన విద్యార్హతలు గలవారు నేరుగా కళాశాలకు విచ్చేసి అడ్మిషన్ విభాగాన్ని సంప్రదించి ఆన్లైన్ లో ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. కళాశాలలో బి.ఏ - రాజనీతి శాస్త్రం, అర్థశాస్త్రం; బీ.కాం-జనరల్, కంప్యూటర్ అప్లికేషన్స్; బి.ఎస్.సి - రసాయన శాస్త్రం, గణిత శాస్త్రం, కంప్యూటర్ సైన్స్, జంతుశాస్త్రం సింగిల్ మేజర్ ప్రోగ్రామ్ లు అందుబాటులో ఉన్నాయన్నారు. కళాశాలలో నిష్ణాతులైన, అదనపు అర్హతలు గల అధ్యాపకులచే విద్యా బోధన జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వంచే పూర్తీ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ సదుపాయం ఉంటుందని, ఈ అవకాశాన్ని విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9949229236, 9704762438, 8106872474.



## మౌంట్ ఫోర్ట్ పూర్వ విద్యార్థుల సంఘం సభ్యుడు మృతి

**-నివాళులు అర్పించిన గుండాల కృష్ణ**

**టీ.మీడియా,జూన్17, ఖమ్మం:** నగరంలోని మౌంట్ ఫోర్ట్ పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు బాలశౌరి హఠాత్తుగా గుండె పోటు తో మరణించారు. విషయం తెలుసుకున్న సంఘం జిల్లా అధ్యక్షులు,ఎస్.బి. ఐ.టి., ఆర్జే సి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ భౌతకకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంచి మిత్రుడిని కొల్పోయానన్నారు. 1982 10వతరగతి బ్యాచ్ కి చెందిన బాలశౌరి అందరి తలల్లో నాలుక లా మేదిలేవాడని కొనియాడారు. ఏదైనా కార్యక్రమం జరిగితే తన భుజాలపై వేసుకుని దాని విజయవంతానికి కృషి చేసేవాడని తెలిపారు. అటువంటి బాలశౌరి మరణం సంఘానికి తీరనీ లోటని అన్నారు. ఈ సందర్భంగా ఆయన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

### అర్ధాంతరంగా ప్రైవేటు స్కూళ్ల మూసివేత..

ఓ విద్యార్థిని 4,5,6 తరగతులు ఒక ప్రైవేట్ స్కూల్లో చదివింది. ఆ స్కూల్ మూతబడటంతో సమీపంలోని సర్కార్ బడిలో చేరింది. 8వ తరగతి వరకు టీసీ అవసరం లేకపోవడంతో సర్కార్ బడిలో అడ్మిషన్ ఇచ్చారు. కానీ, ఇప్పుడు లోకల్ కోటాలో సీట్లు, ఉద్యోగాల కోసం స్టడీ సర్టిఫికెట్లు లేకపోవడంతో సదరు విద్యార్థి ఇబ్బందులు పడుతున్నది.ఓ విద్యార్థికి ఇంటర్‌లో 992 మార్కులు వచ్చాయి. ప్రవేశ పరీక్షలో మంచి ర్యాంకు కూడా వచ్చింది. కానీ, స్టడీ సర్టిఫికెట్ లేకపోవడంతో మెరిట్ ఉన్నా సీటు పొందలేని పరిస్థితులున్నాయి ఓ ప్రైవేట్ స్కూల్ ఏండ్లుగా నడువడంలేదు. కానీ, ఈ స్కూల్స్ నుంచి బోగస్ స్టడీ సర్టిఫికెట్లు జారీ అవుతున్నాయనే ఆరోపణలున్నాయి.కొన్ని ఎయిడెడ్ స్కూళ్లు మూతబడ్డా, రికార్డులింకా ఆయా బడుల్లోనే ఉన్నాయి. ఈ స్కూళ్లల్లో బోగస్ స్టడీ సర్టిఫికెట్ల దందా మూడు పువ్వులు.. ఆరు కాయల చందాన్ని తలపిస్తున్నదట.కొంతకాలం క్రి ఓ గుర్తింపు లేని ప్రైవేట్ స్కూల్‌ను అధికారులు తనిఖీ చేస్తే విస్తుగొలిపే నిజాలు బహిర్గతమయ్యాయి. 2014-2019 వరకు అడ్మిషన్ రిజిస్టర్, హాజరు, నామినల్ రోల్స్ రికార్డులు అస్థిరంగా ఉన్నాయి. పెన్సిల్‌తో రిజిస్టర్‌లో రాశారు. ఒకదానిపై మరొకటి రాయడం, కొన్నింటిని చెరిపివేసిన గుర్తులుండటం గమనార్హం. అడ్మిషన్ నంబర్ల మధ్య తీవ్రమైన అంతరముంది. విద్యార్థులు ప్రవేశం పొం దిన.. పాఠశాల నుంచి నిష్క్రమించిన వివరాల్లేవు. ఇలాంటి స్కూళ్లు బోగస్ సర్టిఫికెట్లు ఇస్తున్నాయన్న ఆరోపణలున్నాయి.

### చెరువు కట్టను పరిశీలించిన

పాత లింగాల చెరువు కట్ట శాశ్వత పరిష్కారం కొరకు 8 మీటర్లు వెడల్పు 15 మీటర్లు లోతుతో పూర్తి కాంక్రీట్ నిర్మాణంతో మరమ్మతులు చేపట్టడం జరగనున్నదని, నాలుగైదు రోజుల్లో ఫైళ్ల క్లియరెన్స్ జరుగుతుందని, ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. పాత లింగాల చెరువు కట్టకు శాశ్వత మరమ్మతులు చేపడుతున్నందుకు రైతులు హర్షం ప్రకటించి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్,డి ఈ భానుమూర్తి, ఏ ఈ శ్యాం కుమార్, సర్పంచ్ ఇట్ట శ్రీను, కిన్నెర సుజాత యడ్లపల్లి బాబు, పండగ కోటి బుచ్చయ్య, జూపూడి గోపాలరావు బైరెడ్డి యుగంధర్ రెడ్డి, లక్ష్మయ్య రమేష్ శ్రీను, రాయల లక్ష్మయ్య రాయల పెద్ద వెంకన్న, గింజల నర్సిరెడ్డి, జగన్నాథ రెడ్డి, భావ్ సింగ్, మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డిప్యూటీ తాసిల్దార్ గా సులోచన



**టి మీడియా, జూన్ 17, ఏన్కూరు:**ఏన్కూరు డిప్యూటీ తహసిల్దార్ గా ఎం సులోచన బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్ ఆర్ ఎల్ ఐ పి .కాంతనపల్లి ప్రాజెక్టు పాల్వంచ నుండి ఇటీవల పెనుబల్లి కి బదిలీ అయ్యారు . అక్కడనుండి ఏన్కూరు కు డిప్యూటేషన్ పై బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెండింగ్ భూసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.



## నిర్దేశిత సమయంలో పరిష్కారం

**-జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**టి మీడియా, జూన్ 17, ఖమ్మం:**జిల్లాలో పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పించేందుకు టిజి-ఐపాస్ క్రింద వచ్చిన దరఖాస్తులను నిర్దేశిత సమయంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధికారులతో టిజి-ఐ-పాస్ కమిటీ సమావేశం నిర్వహించి పరిశ్రమల స్థాపన, టిజి ఐపాస్ అనుమతులు, టి – ప్రైడ్ పై పథకం అమలుపై అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,లి జిల్లాలో టీజి ఐపాస్ విధానం అమలవుతున్న తీరును ఆరా తీశారు. జిల్లాలో పరిశ్రమల అనుమతుల దరఖాస్తులను సకాలంలో జారీ చేయాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు సంబంధించి వివిధ శాఖల అనుమతులకు వేచియున్న ప్రతిపాదనల సమస్యలపై సమీక్షించారు. పెండింగ్ లో ఉన్న ప్రతిపాదనలు సైతం తక్షణమే సమీక్షించి నిర్ణయం తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో టీ – ప్రైడ్ పథకం క్రింద నూతనంగా ఏర్పాటు చేసిన 12 ఎస్సీ, 13ఎస్టీ యూనిట్లకు ఒక కోటి 35 లక్షల 31 వేల 146 రూపాయల పెట్టుబడి సబ్సిడీని మంజూరు చేయడం జరిగిందన్నారు. పావలా వడ్డీ క్రింద ఒక ఎస్టీ యూనిట్ కు 46 వేల 374 రూపాయల సబ్సిడీ అందించామన్నారు. పరిశ్రమల శాఖ సంక్షేమ శాఖల సమన్వయంతో పథకాలు అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జి.ఎం. పరిశ్రమల శాఖ ప్రవీణ్ కుమార్ , లీడ్ బ్యాంకు మేనేజర్ రవి ప్రసాద్, ఆర్డీవో శ్రీనివాస రావు, ఇడి ఎస్సి కార్పొరేషన్ ముజాహిద్, డిడి గిరిజన శాఖ విజయలక్ష్మి, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాస చారి, జిల్లా ఉపాధికల్పన అధికారిణి మాధవి, పరిశ్రమల శాఖ ఏడి నకుల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ ధరతో పశుగ్రాస విత్తనాలు.

**టీ మీడియా జూన్ 17 కూసుమంచి:**పశువుల మేతకు అవసరమైన పశుగ్రాస విత్తనాలు ( జాడు గింజలు ) సబ్సిడీ ధరతో అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కూసుమంచి మండల పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి రాజశేఖర్ తెలిపారు త్వరగా మేత దశకు పెరిగే సి హెచ్ ఎస్బి 24 ఎం ఎఫ్ మేలు రకం జొన్న గింజలు కూసుమంచి ప్రాథమిక పశు వైద్య కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ రకం మేతను రైతులు, పశుపోషకులు పశువులకు ఆహారంగా అందిస్తే దృఢంగా పెరగడంతో పాటు,అధిక పాల ఉత్పత్తి ఇస్తాయని ఆయన చెప్పారు. ప్రభుత్వం సబ్సిడీతో ధరతో పంపిణీ చేస్తున్న పశుగ్రాస విత్తనాలను రైతులు, పశుపోషకులు సద్వినియోగ పరుచుకొని, పశు అభివృద్ధికి కృషి చేయాలని డాక్టర్ రాజశేఖర్ కోరారు.

# ఆధునిక సాగుతో అధిక లాభాలు

**నాబార్డ్ డి డి ఎం**




**టీ మీడియా, జూన్ 17, కూసుమంచి:**ఆధునిక పద్ధతిలో చేపలు సాగు చేస్తే అధిక లాభాలు ఆర్జించవచ్చని నాబార్డ్ బ్యాంకు ఖమ్మం జిల్లా అభివృద్ధి మేనేజర్ ఎల్ సుజిత్ కుమార్ అన్నారు. పాలేరు మధ్య పరిశోధన కేంద్రం లో బయోఫ్లాక్ విధానం తో చేపల పెంపకం పై మూడు రోజుల పాటు మత్స్యకారులకు జరిగిన చివరి రోజు బుధవారం శిక్షణ లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తమ బ్యాంకు ద్వారా మత్స్యకారు లు రైతులకు అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఆయన ఆకాంక్షించారు. చేపల సాగు నేషనల్ ఫిష్ డిజిటల్ ప్లాట్ ఫామ్ గురించి సుజిత్ కుమార్ క్లుప్తంగా ప్రతినిధులకు చెప్పారు. రాజన్న సిరిసిల్ల జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు చొప్పరి రామచంద్రం మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకొని ఆర్థిక అభివృద్ధి పొందాలని కోరారు. ప్రొఫెషనల్ కుమారి దివ్య మాట్లాడుతూ బయో ఫ్లాంట్ విధానంలో చేపలకు సోకే వ్యాధులు,వాటి నివారణ చర్యలు గురించి సవివరంగా చెప్పారు. శిక్షణలో పొందిన విషయాలను ఆచరణలో పెట్టి ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాల సద్వినియోగంతో ఆర్థిక పరిపుష్టి పొందాల దివ్య ఆకాంక్షించారు ఈ శిక్షణలో నాగర్ కర్నూల్ రాజన్న సిరిసిల్ల సూర్యాపేట ఖమ్మం జిల్లాలకు చెందిన మొత్తం 25 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. శిక్షణ అనంతరం వారికి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రవీందర్ శాంతన్న నేలకొండపల్లి ఆక్వా ప్రీన్యూర్ అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జారె చేతుల మీదుగా బీటీ రోడ్డు శంకుస్థాపన

**-మూకమామిడి నుండి ఎర్రప్పగుంపు**

**టీ.మీడియా,జూన్17, ములకలపల్లి:**మండలంలోని మూకమామిడి గ్రామ పంచాయతీ పరిధిలోని మూకమామిడి నుండి ఎర్రప్పగుంపు గ్రామం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. అశ్వరావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ.ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఈ రోడ్డు తో మూకమామిడి నుండి ఎర్రప్పగుంపు రంగాపురం గ్రామాల నుండి మండలానికి మధ్య రాకపోకలు సులభతరం కానున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ. గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. రోడ్ల నిర్మాణం పూర్తయితే మూకమామిడి పంచాయతీ నుండి చెవిటిగూడెం పంచాయతీ కలుపుకొని ములకలపల్లి మండల కేంద్రానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తానని తె ద ా వ్ ం ా రైతులు, విద్యార్థులు, ఉద్యోగులకు ప్రజలకు రవాణా సౌకర్యం ఎంతో ఉపయోగంగా ఉంటుంది అని అన్నారు. త్వరలోనే మూకమామిడి ప్రాజెక్ట్ ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానని, గ్రామాలలో మిగిలిన సిసి రోడ్లు మంజూరు చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి మూకమామిడి పంచాయతీ గ్రామాలలో పలు సమస్యలపై ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో తిమ్మంపేట సర్పంచ్ తుర్రం శ్రీనివాస్ రావు జగన్నాధపురం సర్పంచ్ కుంజా వినోద్ ములకలపల్లి మండల ఎంపీడీవో రామారావు ఎమ్మార్వో బిందు,ఏ ఈ సురేష్,పిఆర్ఏఈ టి



శ్రీనివాసరావు,ఆర్డబ్ల్యూఏఈ వరప్రసాద్,ఎంపీ ఓ రమేష్ బాబు,హౌసింగ్ ఏఈ కే సాహిత్య కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బత్తుల అంజి,తాండ్ర ప్రభాకర్ పాల్గొన్నారు. శంకుస్థాపన స్థలాన్ని పూలతో,మామిడి తోరణాలతో అలంకరించారు .గ్రామస్తుల చిరకాల కోరిక నెరవేరినందుకు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే గారికి ఘనంగా స్వాగతం పలికారు.

# స్వచ్ఛంద సంస్థలు వైద్య సేవలు అందించాలి

**టీ.మీడియా,జూన్17,చింతూరు:**పోలవరం జిల్లాలోని గిరిజన ప్రాంతంలో ప్రజలకు వైద్య సేవలు అందించే విధంగా ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం చింతూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రాంగణంలో సుశ్రుత ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మెడికల్ క్యాంప్ ప్రారంభోత్సవానికి పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి శుభం నొక్వాల్ ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని మారుమూల గ్రామాలలోని ప్రజలకు ప్రభుత్వంతోపాటు వివిధ రకాలైన స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఈ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆయన అన్నారు. సుశ్రుత ఫౌండేషన్, ఏషియన్ వాక్యులర్ హాస్పటల్ వారిచే ఉచిత వెరికోస్ విన్స్ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయమని ఆయన అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో వెరికోస్ విన్స్ (బుడిపెలుగా ఉండే నరాలు), వాచిన నరాలు, కాళ్ల పాదాలపై పుండ్లు వాపు, కాళ్ళ వేళ్లకు గ్యాంగ్రిన్,సన్నని నరాలు తదితర సమస్యలతో బాధపడుతున్న వారికి ఈ ఉచిత వైద్య శిబిరం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరం ద్వారా 5వేల



రూపాయలు విలువగల వాక్యులర్, సర్జన్, కన్సల్టేషన్, కలర్ డోప్లర్ స్క్రీనింగ్ టెస్ట్ ఉచితముగా రోగులకు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య కేంద్రం ఇంచార్జి సూపర్డెంట్ డాక్టర్ దివ్య, వైద్యాధికారులు శివకుమార్, స్పందన, చలపతి, రమణారావు, శశికళ తదితరులు పాల్గొన్నారు.

## యోగా సాధన

స్థాయిలో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, మోతుగూడెం డ్యామ్ వద్ద నిర్వహించడం జరిగిందన్నారు.పోలవరం జిల్లాలో అపారమైన పర్యాటక సామర్థ్యం ఉందని, పుష్ప, అఖండ తదితర పలు ప్రముఖ చిత్రాల చిత్రీకరణ ఈ ప్రాంతాల్లో జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో చింతూరు సబ్ కలెక్టర్ ఐ టి డి ఎ చింతూరు పి వో శుభం నొక్వాల్, ఓ ఎస్ డి పంకజ్ కుమార్ మీనా, ఏ ఎస్ పి బి. హేమంత్,డీఎఫ్ఓ శివకుమార్ గంగల్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ గొర్లె.సునీత, డి ఎం ఓ హెచ్ ఓ డాక్టర్ పి. సరిత, డి ఆర్ డి ఏ పి డి డాక్టర్ దాసరి రత్నాకర్ రావు, ఏపీవో జనరల్ రామ తులసి, డిడిఓ, వెంకటనారాయణ, ఐసిడిఎస్ పిడి కె. ఉమా, జిల్లా మత్స్యశాఖ అధికారిని దిల్షాద్, ఈ ఈ మురళి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏవో రాజ్ కుమార్, అన్ని మండలాలకు సంబంధించిన ఎంపీడీవోలు, తాసిల్దార్లు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యూరియా యాప్ విజయవంతం..

విత్తి నష్టపోవద్దని హెచ్చరించారు.పత్తి పంటను జూలై 15 వరకు విత్తుకోవచ్చని,వర్షాలు పడకముందే తొందరపడి విత్తనాలు వేయవద్దన్నారు.బోరుబావులలో భూగర్భ జలాలు తగ్గే అవకాశం ఉన్నందున వరి సాగును తగ్గించి పెసర,మినుము,జొన్న వంటి పంటలను సాగు చేయాలని సూచించారు.యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా వినియోగాన్ని పెంచాలని,కాంప్లెక్స్ ఎరువుల్లో కూడా యూరియా ఉంటుందని తెలిపారు.సాధారణ యూరియా వినియోగంలో అధిక భాగం వృథా అవుతుందని,నానో యూరియా,నానో డీఏపీ తక్కువ ఖర్చుతో అధిక ప్రయోజనాలను అందిస్తాయని చెప్పారు.శాస్త్రీయ పరీక్షల అనంతరమే వాటిని రైతులకు సిఫారసు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వైరా ఏడీఏ తుమ్మలపల్లి కరుణశ్రీ,ఏవో అనిల్,ఏఈవోలు నరేష్,మహేష్,మున్నీ, సహకార సంఘం కార్యదర్శి బొల్లు హనుమంతరావు,ఆత్మ కమిటీ డైరెక్టర్ భూక్య పద్మ తదితరులు పాల్గొన్నారు.